# ఘనమైన నివాళి

**నల్లగొండఅర్బన్ అక్టోబర్23 ( ప్రభాతవార్త )** జాతీయ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, యుటిఎఫ్ పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ నాగటి నారాయణ సంతాప సభ నల్లగొండ జిల్లా కేంద్రంలో యస్‌బిఆర్ గార్డెన్స్ నందు టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ ఎంతో అంకుట దీక్ష కలిగిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడని, నిరంతరం ఉపాధ్యాయ సమస్యల సాధనకు పోరాటం చేసిన అలుపెరుగని యోధుడని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను సమూలంగా నాశనం చేస్తుందని, నారాయణ లాంటి వారు ప్రభుత్వ విద్యా వ్యవస్థ పటిష్టత కోసం కృషి చేస్తూ యుటిఎఫ్ సంఘ నినాదాలైన అధ్యాయం, అధ్యాపనం, సామాజిక స్పృహలను పూర్తిగా ఆకలింపు చేసుకొని ముందుకు సాగారని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే నిజమైన నివాళి అని తెలిపారు. ముఖ్య అతిథుల్లో ఒకరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ వారి అడుగుజాడల్లో టీఎస్ యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ముందుకు సాగుతుందని అన్నారు. మరో ముఖ్య అతిథి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ నారాయణ తో ఉద్యమ సహచరుడిగా తనకున్న అనుబంధాన్ని, సాన్నిహిత్యాన్ని ఉపాధ్యాయ ఉద్యమ అనుభవాలను గుర్తుచేసు కుంటూ నారాయణ ఉపాధ్యాయ సమస్యలకు గల మూల కారణాలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారం కోసం కృషిచేసిన వ్యక్తిగా కోనియాడుతూ అనగారిన సామాజిక వర్గం నుండి ఇంత ఉన్నత స్థాయికి ఎదగడం ఒక యుటిఎఫ్ సంఘం లోనే సాధ్యమవుతుందని తెలిపారు. మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లా డుతూ తాను శాసనసభాపక్ష నేతగా ఉన్నప్పుడు నారాయణ వివిధరకాల ఉపాధ్యాయుల సమస్యల గురించి వివరిస్తే తాను శాసనసభలో ప్రశ్నించేవా డినని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు



తుమ్మల వీరారెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి, జి నాగమణి , నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు బ.ఆంజనేయులు, పెన్షనర్ సంగం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, టీఎస్ యూటీఎఫ్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్య క్షులు బి. శ్రీనివాసచారి , బి.అరుణ, కోశాధికారి ఎన్ . శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్ . సరళ, సీనియర్ నాయకులు కే.గోవ ర్ధన్ గార్లు, జిల్లా ఆఫీస్ బేరర్ లు వివిధ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మండల బాధ్యులు, సీనియర్ నాయకులు పెన్షనర్స్, కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని నారాయణ గారికి ఘనమైన నివాళులు అర్పించారు.

## కేసిఆర్ ఆహంకారంతోనే ఉద్యమ ద్రోహుల పార్టీగా మారిన టిఆర్ఎస్ : బూర నర్సయ్యగౌడ్

**చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



ఉద్యమ కారుల పార్టీగా ఉన్ని టిఆర్ఎస్ నేడు కేసిఆర్ ఆహంకారంతో ఉద్యమ ద్రోహుల పార్టీగా మారిందని మాజీ ఎంపీ, బిజెపి నాయకులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం చిన్నకొండూరు, పెద్దకొండూరు, మసీదుగూడెం, శేరిల్లా, మందోళ్లగూడెం, సప్పిడోళ్లగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల, జైకేసారం, లింగోటం గ్రామాల్లో రాజగోపాల్‌రెడ్డి బూర నర్సయ్యగౌడ్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కూన శ్రీశైలం,రాకేష్‌రెడ్డిలతో కలిసి ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న నాటి నుంచి నేటి వరకు కేసిఆర్ ఆహంకారం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ఉద్యమ కారులను అవమానపర్చుతూ, పార్టీలోకి తెలంగాణ ద్రోహులను తీసుకుని ఉద్యమ కారులను అవమానపర్చుతున్నారన్నారు. దీని పలితంగానే వివేక్ వెంకటస్వామి, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాను రాజీనామా చేసినట్లు తెలిపారు. ప్రగతి భవన్ గేట్లు ఓపెన్ కావాలంటే మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. టిఆర్ఎస్‌లో బిసిలను చిన్న చూపు చేసేవారని, తాను రాజీనామా చేయడంతో పది మంది బిసిలను పిలుచుకుని టిఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో టిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోతుందన్నారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న 18 మంది కాంగ్రెస్ ఎమె ్మల్యేలను సభకు ప్రజలు పంపితే 12 అసెంబ్లీలో ప్రశ్నించే గొంతు ఉండ వద్దని కేసిఆర్ 12 మంది ఎమ్మెల్యేలను కొన్నాడన్నారు. తాను అమ్ముడు పోయాడని అంటున్నారు కాదా.. అమ్ముడు పోయే వాడినే అయితే ఆ 12 మంది ఎమ్మెల్యేలతో పాటు తాను టిఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని కాదా అన్నారు. మునుగోడు మసమస్యలు పరిష్కారం కోసం వంద సార్లు అడిగినా అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకుండా నిజమైన ఉద్యమ కారులను అణచివేశాడన్నారు. ప్రజా సమస్యలపై తాను రాజీనామా చేస్తే వంద మంది కౌరవ సైన్యాన్ని తీసుకువచ్చి డబ్బులు ఇచ్చి నీచ రాజకీయాలను నడుపుతున్నాడన్నారు. బంగారు తెలంగాణ అంటూ కేసిఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దుకున్నాడన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో నిధులు లేక పిల్లాయిపల్లి కాలువ నిర్మాణం చేపట్టలేక కాంట్రాక్టరు వెళ్లిపోతే తన సొంత నిధులు రూ.30 కోట్లు వెచ్చించి ఈ ప్రాంత రైతుకలు సాగునీరు అందించానన్నారు. ప్రతి గ్రామలో సమస్యలు ఉన్నాయని తన దృష్టికి తీసుకువస్తే తన సొంత నిధులు వెచ్చించి సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడ్డానన్నారు. తాను అమిత్‌షాను కలిసిన నాడే నా పని అయిపోయిందని కేసిఆర్‌లో వంకు పుట్టుకుందన్నారు. దెబ్బకు గట్టుప్పల్ మండలాన్ని ప్రకటించి గ్రామానికి ఒక ఎమ్మెల్యేను ఇంచార్జీగా, ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకువచ్చానన్నారు. ఈటెల రాజేందర్‌ను ఓడించేందుకు దళిత బంధు తీసుకరాగా, మునుగోడులో తనను ఓడించేందుకు గొల్ల కురుమల ఖాతాల్లో డబ్బులు వేశారన్నారు. బిజెపి కాస్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి మునుగోడు సమస్యలను పరిష్కరించేందుకు తన పదవికి రాజీనామా చేశాడన్నారు. మునుగోడు సమస్యలను పరిష్కరించేందుకు రాజగోపాల్‌రెడ్డి నిధులు అడిగితే ప్రకటనల పేరా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టారన్నారు. కానీ ప్రజా సమస్యలపై రాజగోపాల్‌రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి ప్రజలకు అండగా ఉన్నాడన్నారు. ప్రజలకు అండగా ఉండే రాజగోపాల్‌రెడ్డి లాంటి వ్యక్తిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## డివైడర్ నిర్మాణంలో యు టర్న్ ఇవ్వాలి

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



డివైడర్ నిర్మాణంలో యు టర్న్ ఇవ్వాలని చేనేత వస్త్ర వ్యాపారులు ఆదివారం పురపాలక కేంద్రంలో రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. పోచంపల్లి పురపాలక కేంద్రంలో ప్రధాన రహదారిలో డివైడర్ నిర్మాణం కొనసాగుతుండగా ప్రపంచ పర్యాటక కేంద్రమైన భూదాన్‌పోచంపల్లికి పర్యాటకులు, వ్యాపారులు, ప్రజలు పనుల నిమిత్తం ప్రతినిత్యం రోడ్డు వెంట వెళ్తుంటారన్నారు. పురపాలక కేంద్రంలోని చేనేత సహకారం ఎదురుగా డివైడర్ నిర్మాణంలో యు టర్న్ ఏర్పాటు చేయాలని కోరారు. పోచంపల్లి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి చేనేత వస్త్ర వ్యాపారులు సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె స్పందించి డివైడర్ నిర్మాణంలో యు టర్న్ ఇవ్వడానికి అధికారులకు సూచిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత వస్త్ర వ్యాపారులు కుడికాల రాంనర్సింహ, దుద్యాల రామకృష్ణ, కొంక లక్ష్మినారాయణ, కందకట్ల శంకరయ్య, ముత్యాలు, మంగళంపల్లి రమేష్, రాజరమేష్, రుద్ర వెంకటయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో పేదరికాన్ని పారదోలడమే ఏకే పౌండేషన్ లక్ష్యం

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 23:**



గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పేదరికాన్ని పారదోలడమే ఏకే పౌండేషన్ లక్ష్యమని పౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్‌కుమార్ అన్నారు. ఏకే పౌండేషన్ అధ్వర్యంలో చేపడుతున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్ ప్రోగ్రాంలను అయన అదివారం హాలియాలోని ఎమ్‌సీఎం డిగ్రీ కళాశాలలో ప్రారంభించి మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్దం అయ్యే వారు ఇంగ్లీష్‌తో ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి భారీ స్థాయిలో జాబ్‌మేళా, ఉచిత స్టడీ మెటీరియల్ వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీష్ అధ్యాపకులు వారణాసి శ్రీనివాసప్రసాద్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్లేటబోయిన సైదులు, ఎరనాగుల సైదులు, మన్నెం వెంకటేశ్వర్లు, వీరసింగ్, శివప్రసాద్, బూడిద గోవింద్, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, అకారపు నరేష్, మోహన్‌రాజు, మన్నెం కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాలకు నవంబర్ 10 వరకు గడువు

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 23:** ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి, ఇంటర్మిడియట్ చేరే విద్యార్థులు నవంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్లకు అప్లై చేసుకోవచ్చున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి అదివారం ఒక ప్రకటనలో తెలపారు. విద్యార్థులు ఇదే చివరి అవకాశంగా భావించి అడ్మిషన్లు పొందావలెనని, పదో తరగతిలో చేరే వారు టీసీ, మూడు పాస్‌పోటోలు, అధార్‌కార్డు, కులం సర్టిఫికెట్‌లను, అదే విధంగా ఇంటర్మిడియట్‌లో చేరే వారు పదవ తరగతి పాస్ సర్టిఫికెట్, టీసీ, ఫొటోలు, అధార్‌కార్డు, కులం సర్టిఫికెట్లను తీసుకురావాలని ఇంకా ఏమైనా వివరాల కోసం 9440275325 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## పూలమాల వేసి నివాళి

**పిల్లి రామరాజు యాదవ్**

**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 23 (ప్రభత వార్త)**



నల్గొండ మున్సిపాలిటీ 8 వార్డ్‌కి చెందిన రావుల సైదమ్మ అనారోగ్యంతో మరణించాగా టీఆర్‌యస్ పట్టణం అధ్యక్షులు' 8 వ వార్డు కౌన్సిలర్' అంకెయస్ పౌ0డేషన్ చైర్మన్ పిల్లి రామ రాజు పూలమాలలు వేసి నివ్వాల్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారుడికి 10. వేలు ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డ్ బీసీ సెల్ అధ్యక్షులు నాగిళ్ళ యాదయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డుపల్లి రవికుమార్, మాజీ కౌన్సిలర్ జయప్రకాష్,తెరాసా సీనియర్ నాయకులు రాజ గౌడ్, శ్రీన్, అంతయ్య, తెక్కినేటి రవి, మాధవ చారీ, తెక్కినేటి శ్రీను, నాంపల్లి సైదులు, సదా మరియు కాలనీ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ రిపోర్టర్ ముసుగులో వసూళ్ల దందా

**ఆలేరు టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



ఆలేరు పట్టణ కేంద్రంలో నకిలీ రిపోర్టర్ ముసుగులో అక్రమ వసూళ్ల దందాలకు పాల్పడుతున్నారని ఆలేరు ఎస్ఐ ఇద్రిస్ అలీ అన్నారు. ఆదివారం ఎన్‌హెచ్ 163 వరంగల్ హైదరాబాద్ నేషనల్ హైవేపై మీడియా పేరుతో నకిలీ కార్డును సృష్టించికొని రిపోర్టర్ ముసుగులో జనగామ జిల్లాకు చెందిన కొడకండ్ల మండలం మైదం చెరువు తండకు చెందిన దారావత్ అనిల్ కుమార్ అనే వ్యక్తి (నిజం న్యూస్) ముసుకులో వ్యాపారస్తులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడు. చివరకు విసుగు చెందిన వ్యాపారస్తులు పోలీసులను ఆశ్రయించారు. వ్యాపారస్తులకు ఫిర్యాదును అందుకున్న ఆలేరు ఎస్సై ఇద్రిస్ అలీ ఆధ్వర్యంలో విచారణ చేసి నిందితుని అతనికి సహకరించిన గోపాల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. గతంలో జనగామ జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా బెదిరించి డబ్బులు వసూలు చేస్తే నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగలరని వారికి అండగా ఉంటామని తెలిపారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

**చింతపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త**

చింతపల్లి మండలపరిధిలో మదనాపురం గ్రామానికి చెందిన జి.మౌనిక తల్లి అనారోగ్యంతో, తం డ్రి యాక్సిడెంట్ లో మృతి చెందారు. దీంతో తల్లిదండ్రులు కోల్పోయిన జి.మౌనిక డిగ్రీ చదువుతుంది. తన చదువు ఆర్థిక ఇబ్బందు లతో ఆగిపోకూడదని విషయం తెలుసుకున్న శ్రీపగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు నిరుపేద విద్యార్థినికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ముత్తు మాట్లాడుతూ పై చదువుల కోసం అన్ని వేళలా సహాయం అందిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎం.కిషన్, దాసా ల క్ష్మణ్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాగులో ఇరుక్కుపోయిన కారు

**ప్రజాప్రతినిధుల నిర్లక్షమే కారణం**

**భువనగిరి టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



మండలంలోని అనాజిపురం-రావిపహడ్ గ్రామాల మధ్య ప్రవహిస్తున్న చిన్నేటి వాగుపై వంతెన మరమ్మత్తు పనులు గత కొంత కాలంగా చేస్తున్నారు. అకాల వర్షాల కారణంగా వంతెన మరమ్మత్తు పనులు మధ్యలోనే ఆపివేయడంతో గత కొన్ని రోజులుగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ నేపద్యంలో వంతెన పై పెద్ద పెద్ద గుంతలు ఉన్న విషయం తెలియని ఒక ప్రయాణికుడు తన కారును వాగు దాటేందుకు ప్రయత్నించడంతో కారు గుంతల్లో ఇరుక్కుపోయింది. కాగా వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు వంతెనకు ఇరువైపులా బారిగేట్లు, ప్రమాద సూచికలు స్థానిక ప్రజాప్రతినిధులు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారుల అనాలోచిన నిర్ణయాల కారణంగా చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి దాదాపు 10 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించి వెళ్లాల్సి వస్తుంది. ఈ నేపద్యంలో వాగులో కారు ఇరుక్కుపోవడం స్థానిక ప్రజాప్రతినిదుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిదులు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి వంతెన మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మిలాద్ నబి వేడుకలు

**భువనగిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



పట్టణంలోని ఏఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జలీల్‌పుర యూత్ ఆద్వర్యంలో మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా ముస్లిం మహిళా మత పెద్దలు మాట్లాడుతూ ఇస్లాం మతంలో మహిళా అభ్యున్నతి, మహిళ రక్షణ, విద్యకు ప్రాదాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిదంగా మహ్మద్ ప్రవక్త ప్రజల వద్ద ఐక్యతను సాధించి ప్రపంచంలో శాంతి నెలకొల్పాలని అందరూ శాంతి మార్గం ఎంచుకుని మంచి మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం మహ్మద్ ప్రవక్త ఆసారె ముబారక్‌ను ప్రదర్శన చేశారు. అదేవిదంగా సాయంత్రం ఆరు గంటలకు జలీల్‌పుర మసీద్‌లో పురుషులకు ఆసారే ముబారక్‌ను ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటి అధ్యక్షులు షేక్ మీరా చౌదరి, సలహాదారులు జహంగీర్ చౌదరి, ఖబీరుద్దిన్, మౌలాన సోబుర్ రహమాన్, మౌలాన దస్తగిరి, అమీరుద్దిన్, వలిబాబ, సుజాయత్ ఉద్దిన్, ఫహీం, గౌస్, రహీం, అస్నుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

## చక్కని ఆరోగ్యం కోసం చెకప్ తప్పనిసరి

**భువనగిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



చక్కని ఆరోగ్యం కోసం హెల్త్ చెకప్ తప్పనిసరి అని జీవితకాలం ఇబ్బందులు అయిన బీసి, షుగర్, థైరాయిడ్, కీళ్లవాతం మొదలగు సమస్య కలవారు చక్కని ఆరోగ్యం కోసం తప్పనిసరిగా నెలకు ఒకసారి చెకప్ చేసుకోవాల్సిందిగా డాక్టర్ రాజ్‌కుమార్ పేర్కొన్నారు. భువనగిరి పట్టణానికి చెందిన ఆర్‌కే హాస్పిటల్, చావ ఫౌండేషన్ ఆద్వర్యంలో యాదగిరిగుట్ట మండలంలోని రామాజిపేట గ్రామంలో పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన 89వ ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ గ్రామ ప్రజలకు ఆరోగ్యం మెరుగుపర్చుకోవడానికి తగిన సూచనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన గ్రామ ప్రజలందరికీ బీపి, షుగర్ మొదలైన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందుల పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్, ఉపసర ంచ్ వీరవెల్లి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జేబుదొంగకు దేహశుద్ది

**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



పురపాలక కేంద్రంలో ప్రతీ ఆదివారం కూరగాయల మార్కెట్ నిర్వహించబడుతుంది. గత కొన్ని రోజులుగా కూరగాయల మార్కెట్‌లో జేబుదొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. గత ఆదివారం మూటపురం గ్రామానికి చెందిన అశోక్ కూరగాయలకు వచ్చి మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేస్తుండగా ఫోన్ కొట్టేసిన దొంగను పక్కనుండి వెళ్తున్న మహేష్ చూసి పట్టుకోవడంతో జేబుదొంగకు దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు. వినియోగదారులు జేబుదొంగలపట్ల అప్రమత్తంగా ఉండాని పలువురు సూచించారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట పల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంతో మంత్రి సబిత సమావేశం

**చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ప్రైవేటు పాఠశాలల సమాఖ్య సదస్సు ఆదివారం చౌటుప్పల్‌లో నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ వినోద్‌కుమార్, రాష్ట్ర మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు హాజరయ్యారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, మారెపల్లి మల్లారెడ్డి, కృష్ణారావు, మంజుల, తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**భువనగిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



చందుపట్ల పిఏసిఎస్ సంఘ పరిధిలోని ముస్తాలపల్లి గ్రామానికి చెందిన పసునాది యాదగిరి(75) అనారోగ్యంతో బాధపడు తూ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు రూ.30 వేలు సంఘం సభ్యుల డివిడెండ్ నిధి నుండి అధ్యక్షులు మందడి లక్ష్మినర్సింహ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లారెడ్డి, సంఘం డైరెక్టర్లు గందమల్ల వెంకటేశ్వర్లు, దంతూరి నర్సింహ, నల్లమాసు రాములు, గుర్రం నాగరాజు, గాదం నాగార్జున్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డాన్స్ స్పోర్ట్స్ అఫ్లిషియేషన్‌లో పాల్గొన్న జిల్లావాసి

**భువనగిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



హైదరాబాద్‌లోని మర్రి లక్ష్మణ్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ఆద్వర్యంలో తెలంగాణ డాన్స్ అఫ్లిషియేషన్ వర్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు తెలంగాణ రా ష్ట్రం 33 జిల్లాల నుండి తెలంగాణ ఒలంపిక్ డాన్స్ స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు బబ్బాల అనీల్‌కుమార్, ఇతర కమిటి సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వై.శ్రీధర్‌రెడ్డి, మాధవ్, 33 జిల్లాల నృత్య క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**అడ్డగూడూర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో విద్యుత్ షాక్‌తో మృతిచెందిన ఆకుల మహేష్ మృదేహానికి సామాజిక ఉద్యమకారులు బాలెంల సైదులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిన్నతనంలో ప్రమాదానికి గురై మృతిచెందడం ఆ కుటుంబానికి తీరనిలోటని తల్లిదండ్రులను పరామర్శించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రిటైర్డ్ ఉపాధ్యాయులు కురాకుల యాదగిరి, బాలెంల సురేష్, మేకల యాదగిరి, కందుకూరి నరేష్, సాగర్, మానుపటి బాలు, పూజారి నాగరాజు, నాగులపల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల మండల కమిటి ఎన్నిక

**అడ్డగూడూర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త :**



అడ్డగూడూర్ మండల కేంద్రంలో విశ్వబ్రా హ్మణ సంఘం నూతన కమిటి ఎన్నిక జిఎం గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. అనంతరం కమిటి ప్రమానస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకంత్‌రాజ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలో బారీ బైక్ ర్యాలీ నిర్వహించి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాల వేశారు. అద్యక్షులుగా రాజపేట శోభన్‌బాబు, ఉపాధ్యక్షులు మారోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాడోజు లక్ష్మణాచారి, కోశాధికారి అంతోజు మల్లయ్య చారి తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా సంఘం నాయకులు వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల విశ్వబ్రాహ్మణ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నష్టపోయామంటూ రైతుల ధర్నా

**.సంబంధిత కంపెనీలు లేదా ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతుల డిమాండ్**

**దేవరకొండ అక్టోబర్ 23, ప్రభాతవార్త:** నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోయామని చందంపేట మండలం రేకుల గడ్డ, యాపాల బావి తండా గ్రామాల రైతులు ఆదివారం దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్ ఏపీజీవీబీ బ్యాంకు ఎదురుగా ఉన్న సువిఘ్నేశ్వరి ఎంటర్ ప్రైజెస్ దుకాణం వద్ద పత్తి మొక్కలతో రోడ్డుపై రైతులు ధర్నా నిర్వహించారు, పంట వేసి నాలుగు నెలలు అయిందని మనిషి లోతు పత్తి చెట్లు ఏపుగా పెరిగిన పూత, పిందే రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, దేవరకొండ పట్టణంలో ఉన్న సువిఘ్నేశ్వర, సత్య సాయి ఎంటర్ ప్రైజెస్ లతో పాటు మరో కొన్ని దుకాణాలలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసి పంటను సాగు చేశామన్నారు, దాదాపు 1000 నుండి 2000 ఎకరాలకు సరిపడా పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రెండు గ్రామాలకు చెందిన రైతులు పంటను సాగు చేశామని తెలిపారు, ఏదేమైనా ఇప్పటికే నకిలీ విత్తనాలు, భారీ వర్షాల కారణంగా పంట దిగుబడి లేక 500 కుటుంబాల రైతులు రూ. లక్షలలో నష్టం జరిగిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, అధికారులు పత్తి విత్తనాలు అమ్మే దళారులతో కుమ్మకవడంతోనే సరైన పర్యవేక్షణ లేక దళారులు రెచ్చిపోయి రైతులను మోసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని రైతులు వాపోయారు, పోలీసులు సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు, కాగా రైతులు సువిఘ్నేశ్వరి ఎంటర్ ప్రైజెస్ దుకాణం యజమాని బచ్చయను నిలదీయడంతో మాకు ఎలాంటి సంబంధం లేదు. ప్రభుత్వం లేదా ప్రభుత్వ అనుమతి తీసుకున్న కంపెనీలకు సంబంధం ఉందని చెప్పడంతో రైతులు దేవరకొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో చందంపేట రూరల్ సిఐ కి ఫిర్యాదు చేశారు, అనంతరం తమకు కంపెనీల నుంచి లేదా ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని రైతులు కేతావత్ మకట్లాల్ , కే. హరిలాల్ , బాలు నాయక్ , రమ్మీ నాయక్ , నాగేశ్వరరావు, కృష్ణయ్య, పంతు, రతన్, లక్ పతి, డాకు, శంకర్, కిషన్, లచ్చిరాం, బూర, మంగు, జయిందర్, బాబూలాల్ తదితర రైతులు కోరుతున్నారు,



# సంక్షేమపథకాలే మునుగోడులో టిఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

**హోంశాఖమాత్యులు మహమూద్‌అలీ**

**మర్రిగూడెం, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మునుగోడులో టిఆర్ఎస్‌కు విజయం చేకూర్చుతాయని తెలంగాణ రాష్ట్ర హోంశాఖమాత్యులు మహమూద్‌అలీ పేర్కొన్నారు. ఆదివారం మర్రిగూడెంలో జరిగిన మునుగోడు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ మండల అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహమూద్‌అలీ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పార్టీని గెలిపించాలని మునుగోడు నియోజకవర్గం ఫ్లోరోసిస్ రక్కసి తోనే బాధపడుతుంటే ప్రభుత్వం వచ్చినా 4 సంవత్సరాల లోపు ఆ సమస్య నుండి విముక్తి కల్పించిన గొప్ప మహానుభావుడు అని ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో 12 టిఎంసిలతో శివన్నగూడెం ప్రాజెక్టు అభివృద్ధికి ఉంటుందన్నారు. మైనారిటీ సోదరుల గురించి ప్రభుత్వం ముస్లిం పిల్లలు చదువుకోడానికి ముస్లిం రెసిడెన్సి స్కూల్‌లోను షాదీముబారక్ ఆర్‌డి స్కీమ్స్ ఎన్నో తీసుకువచ్చి ముస్లింల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఎన్నికల ఇన్చార్జి అబ్దుల్ బాసిత్,జబ్బర్, కో ఆప్షన్ నెంబర్ యాకుబ్ అలీ, సత్తార్, సలీం ,జావిద్ , బద్రిబాయ్, ఖలీల్ భాయ్. జావిద్ భాయ్ పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం

**ఎస్.పి నాగేశ్వరరావు**

**దేవరకొండ అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయడం గొప్ప త్యాగమని డిఎస్పి నాగేశ్వరరావు అన్నారు, ఆదివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోని దేవరకొండ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల స్మారకార్థం రక్తదాన శిబిరం నిర్వహించి మాట్లాడారు, అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణ త్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు, రక్తదాన శిబిరానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి డి.ఎస్.పి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ డాక్టర్ రాముల నాయక్, దేవరకొండ సీఐ శ్రీనివాస్, డిండి సిఐ పరశురాం, ఎస్సైలు బాలకృష్ణ, యాదయ్య, రాజు, నారాయణరెడ్డి, వెంకటయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,

# టీఆర్ఎస్ నుండి సిపిఎంలో చేరిన నర్సింహా

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సీపీఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు బొంతల చంద్రారెడ్డి అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అరూరి నర్సింహా టీఆర్ఎస్ పార్టీ నుండి తిరిగి సిపిఎం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన నర్సింహాకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో సీపీఎం పార్టీ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, పార్టీ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, గ్రామశాఖ కార్యదర్శి పంది నరేష్, నాయకులు దేశబోయిన నర్సింహా, నాతి వెంకటరామయ్య, మామిడి రాములు, అరూరి శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, గడ్డం నర్సిరెడ్డి, సుర్కంటి రాంరెడ్డి, అరూరి దుర్గయ్య, కందాటి యాదిరెడ్డి, నాతి కిరణ్, సుర్కంటి పాపిరెడ్డి, గోలి సాయికిరణ్, అరూరి ఊషయ్య, గుర్రం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన వట్టి నరేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అతని మిత్రులు ఆర్థిక సాయం చేసి బాసటగా నిలిచారు. తనతో పాటు చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1989-90లో కలిసి చదువుకున్న పదవ తరగతి మిత్ర బృందం రూ. 10,000 నగదును ఆర్థిక సాయంగా అందజేసి తమ ఉదారతను చాటారు. ఈ మేరకు నగదును ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల శ్రీనివాస్, మెండె వెంకన్నబాబు, మిట్టపల్లి కృష్ణ, సామ వెంకట్ రెడ్డి, ఓం ప్రకాష్, కొంపల్లి శ్రీను, అద్దెల మోహన్ రెడ్డి, కంబాలపల్లి కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహా మృతికి మండలి చైర్మన్ నివాళి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి నర్సింహా గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కంచర్ల జన్నారెడ్డి, పోలగోని స్వామి, ఉయ్యాల నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శాలిగౌరారం, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



గత స్మృతులను వండలంలోని వల్లాల హైస్కూల్ 1992-1996 వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ వచ్చిన పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులందరు ఒకచోట చేరి ఎంతో ఆనందంగా, గత స్మృతులను నెమరువేసుకుంటూ ఎంతో ఆనందంగా సమ్మేళనాన్ని జరుపుకున్నారు. బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు చెరుకు రాములు, ఎన్. కిష్టయ్య,అర్జున్,రామలింగయ్య, వీరమల్ల రవీందర్, నర్సయ్యలను శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

**డిండి, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మత్స్యకారుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ముదిరాజ్ సంఘం మండలశాఖ అధ్యక్షులు గిరమోని శ్రీను పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సింగరాజుపల్లి వావిలి కోల్, తవక్లాపూర్, పడమటపల్లి,ఎర్రగుంటపల్లి మత్స్యపారిశ్రామిక సొసైటీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన చేప పిల్లలను చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గిరమోని శ్రీనుముదిరాజ్, సంఘం మండల యువజన అధ్యక్షులు కటికర్ల కరుణాకర్, మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు మేల్ల యాదయ్య,ఎఫ్డీఓ మారయ్య చేతుల మీదుగా చెరువులో చేప పిల్లలను వదిలి మాట్లాడారు. మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని, తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జింకల రాకేశ్, కార్యదర్శి మేల్ల సాయికుమార్, కార్యవర్గసభ్యులు, సంఘ సభ్యులు పాల్గొనడం పాల్గొన్నారు.

# ఎరగండ్లపల్లిలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**– 50 వేల పైచిలుకు ఓట్లతో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయం తథ్యం**

**చింతపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్టణం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎరగండ్లపల్లి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టే పలు అభివృద్ధి పథకాలతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మునుగోడులో నిరుపేదలకు అందినఆ సంక్షేమ ఫలాలే నేడు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. రూ.18 వేల కోట్లకు అమ్ముడుపోయిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మరోసారి మునుగోడు ప్రాంత ప్రజలను డబ్బు, మద్యంతో ఓటర్లను కొనుగోలు చేయడం సిగ్గు చేటనాన్నారు. ప్రజలకు సేవ చేయలేని వ్యక్తి ప్రజల ముందుకు ఎలా వస్తాడని ప్రశించారు. ఓట్లు వేసి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కార్యకర్తలు గెలిపించాలని, రాజగోపాల్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉనార్నరన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ లక్ష్యంగా, ముందుకు వెళుతూ సాగు, తాగు నీరు అందించేందుకు ఎంతో కృషి చేస్తునార్నరనార్నరు. ఈ కార్యక్రమంలో వీరి వెంట మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దంటు జగదీశ్వర్, యాచారం మాజీ జడ్‌పిటిసి కర్నాటి రమేష్‌గౌడ్, ఎంపిపి కృపేష్, ఓరుగంటి యాదయ్యగౌడ్, ఎన్.జంగయ్య, జి.భాస్కర్, జి.యాదయ్య, శివ, వంశీ, సాయి తదితరులు కార్య క్రమంలో పాల్గొన్నారు.

# మన్మయ విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో మధుసూదనాచారికి వినతి

**చింతపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మన్మయ విశ్వబ్రాహ్మణులకు తెలంగాణ ప్రభుత ్వం అన్ని విధాలుగా చేయూతనం దిస్తుందని, విశ్వ బ్రాహ ్మణులకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని మాజీ స్పీకర్ కె.మధుసూదనాచారి పేర్కొన్నా రు. ఆదివారం మర్రిగూడ మండలకేంద్రంలో మన్మయ సంఘ విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం ఏరా ్టు చేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఉప ఎన్నికలలో ప్రతి ఒక్కరు టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని విశ్వ బ్రాహ్మణుల సంఘం ఒక్క తాటిపై నిలబడి ఓట్లు వేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు పలు సమస్యలను మధుసూ దనాచారి దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో చర్చించి మన్మయ విశ్వ బ్రాహ్మణ సంఘానికి బడ్జెట్ లో నిధులు కేటాయించి డబల్ బెడ్‌రూంలు, పింఛన్లు, కుల వృత్తులకు బ్యాంకు రుణాలు అందించేందుకు సూ చించారు. మన్మయ సంఘ కార్మికులకు చేతి వృత్తులతో పని చేసే కార్మికులకు విద్యుత్ మోటార్లు సబ్సిడిపై అంది ంచేందుకు కృషి చేస్తామన్నారు. పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి విశ్వ బ్రాహ్మణుల అభివృది ్ధకి కృషి చేస్తామన్నారు. కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్య క్రమంలో మన్మయ సంఘ రాష్ట్ర నాయకులు నాగార్జునచారి, ఎస్.నర్సింహాచారి, మదనాచారి, రంగాచారి, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# మనీ, మద్యంతో ప్రజాస్వామ్యం కళ్లకు గంతలు కట్టవద్దు

**– డా.చెరుకు సుధాకర్**

**చింతపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మునుగోడులో ఉప ఎన్నికలు రావడానికి కారణం ప్రజాస్వామ్యాన్ని అమ్ముకొని రూ.18 వేల కోట్లను డిల్లీలో తాకట్టు పెట్టిన రాజగోపాల్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం నేరా ్పలని డా.చెరుకు సుధాకర్ అన్నారు. ఆదివారం మర్రిగూడెం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు రాజకీయాలను ప్రజలు చీదరించుకుంటున్నారని, ప్రజాస్వామ్యంలో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు నాయకులు మొండి చేయి చూపించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి పార్టీలు మారుతున్నారని, 5 సంవత్సరాలు సేవ చేయాలని మునుగోడు ప్రజలు రాజగోపాల్‌రెడ్డికి అవకాశం కల్పిస్తే మనోభావాలను దెబ్బ తీసే విధంగా వారి ఓట్లను ఢిల్లీలో తాకట్టు పెట్టి ఎన్నికలకు సిద్ధమయా ్య రన్నారు. అలాంటి వ్యక్తులను ఈ ప్రాంతం నుండి తరిమి వేయాలన్నారు. అదేవిధంగా ఆడబిడ్డను ఓడించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర మంత్రివర్గం సైతం గ్రామాలలో తిష్టవేసి మద్యం, డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి మునుగోడు ప్రాంతానికి చేసిన సేవలు, అభివృద్ధి దర్శనమిస్తునా ్నయి తప్ప ఎనిమిది ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. ఇకనైనా మునుగోడు ప్రజలు కళ్లు తెరిచి అభివృద్ధికిపాటు పడి సేవ చేసే వ్యక్తులకే తమ ఓటు వినియోగించుకోవాలన్నారు. ఏనాడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఫామ్ హౌస్ నుండి పరిపాలన కార్యాలయానికి వెళ్లకుండా మునుగోడు ప్రాంతానికి వచ్చి ప్రజలను ఓట్లు అడుక్కోవడం సిగ్గు చేటన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అరాచకాలను మునుగోడు ప్రజలు ఉప ఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పాల్వాయి స్రవంతికి మహిళలు బ్రహ్మరథం పడుతునా ్న రని, పాల్వాయి స్రవంతి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ అనిల్‌రెడ్డి, ఓబిసి స్టేట్ కోఆర్డినేటర్ ముద్దం నర్సింహగౌడ్, వెంకటేష్, లింగస్వామి, వెంకటయ్య, నర్సింహ, ఎస్సీ సెల్ నాయకులు శ్రీను, ముత్యాలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా విజయంతో మిన్నంటిన సంబరాలు

**డిండి, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



టీ20 ప్రపంచకప్‌లో భాగంగా మెల్ బోర్న్ స్టేడియంలో పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠ మ్యాచ్ లో టీమిండియా విజయం సాధించింది. ఈసందర్భంగా డిండి క్రికెట్ క్లబ్ (డిసిసి) ఆధ్వర్యంలో స్థానిక మైదానంలో బాణాసంచా కాల్చి విజయోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో డిసీసీ సభ్యులు, యం.ఏ.ఖలీం, వార్డ్ మెంబెర్ జయవర్ధన్, రషీద్, ప్రశాంత్, రహమాత్, షబ్బీర్, రవి, సంతోష్ పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన టిడిపి నాయకులు

**మునుగోడు, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



టిడిపి మునుగోడు మండలశాఖ అధ్యక్షుడు జిట్టగోని యాదగిరి ఆదివారం తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరాడు. ఈయన గతంలో మునుగోడు3 ఎంపీటీసీగా, మునుగోడు ఉపసర్పంచ్‌గా పనిచేశాడు. ప్రస్తుతం సింగిల్ విండోడైరెక్టర్‌గా పనిచేస్తున్న యాదగిరి మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నాడు. యాదగిరితో పాటు ఆయన ఆధ్వర్యంలో నారగోని లక్ష్మయ్య, నారగోని ఎల్లయ్య, రెవెల్లి అశోక్, వట్టికోటి రాజు, రెవెల్లి గణేష్, కట్ట సత్తయ్య, తీగల యాదయ్య, నీరుడు సైదులు, మరో 200 మందికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడులోముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన యాదగిరి తమ పార్టీలో చేరడం బీజేపీకి ఎంతో బలాన్ని చేకూర్చిందన్నారు. తన గెలుపుకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. తాను ప్రతిఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. యాదగిరి మాట్లాడుతూ ప్రజా నాయకుడు, పేద ప్రజలకు ఆపద్బాంధవుడిగా ఉన్న కోమటిరెడ్డి గెలుపుకోసం తాను శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ సర్పంచి పందుల నర్సింహ, జమ్ముల కృష్ణయ్య, జిట్టగోని కృష్ణకుమార్, పందుల సంపత్, జిట్టగోని దశరథ, జిట్టగోని సైదులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ ఓర్వలేకనే దాడులు

**మునుగోడు, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మండలంలోని కొరటికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మందుల సైదులు వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై వస్తున్న ఆదరణ ఓర్వలేక బిజెపి గుండాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పాల్వాయి స్రవంతి గారిపై దాడి చేయాలని కుట్రపన్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు యువసేన కాంగ్రెస్ నాయకుల పైన దాడి చేయడానికి ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయాలని ఎంతమంది గుండాలు వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలకు దూరం చేయలేరన్నారు. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఓర్వలేక బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ క్యాడర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ బెదిరించడం ఈసీ పరిగణలోకి తీసుకొని ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ క్యాడర్ పైన బెదిరింపులుగాని ఏ ఇతర చర్యలుగాని చేస్తే ఊర్లో అడుగుపెట్టకుండా యువజన కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వార్డ్‌సభ్యులు అన్నం సైదులు, అయితగోని సైదులు, దండు లింగస్వామి, బొల్లం యాదగిరి, అన్నం శ్రీశైలం, బొడిశే వెంకన్న, దండు విక్రమ్, దండు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఆత్మగౌరవాన్ని నిలబెడుతా

**ఎన్నికల ప్రచారంలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల**

**మునుగోడు, అక్టోబర్ 23 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ బలపర్చిన తనను గెలిపించాలని, మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెడతానని, ఆగిపోయిన అభివృద్ధిని చేసి చూపిస్తానని, మునుగోడు ప్రజల రుణం తీర్చుకుంటానని మునుగోడు టిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూరు మండలంలోని ఉడతలపల్లి, దుబ్బగూడెం, కోటయ్యగూడెం,పడమటి తల్లా మరియు కస్తాల గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ఎన్నికల ఇన్‌చార్జులు తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు,మండల,గ్రామ స్థానిక ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ, సీపీఐ, సీపీఎం ముఖ్య నాయకులు పాల్గొనగా, ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా గ్రామానికి ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన వారికి గ్రామస్తులు, మహిళలు బోనాలు, బతుకమ్మలతో, డప్పులు, కోలాటాలు పాటలతో మంగళహారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

**భారీగా టిఆర్ఎస్‌లో చేరికలు....** చండూరు మండలం పడమటి తల్లా గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి 10 కుటుంబాలు కస్తాల గ్రామం కాంగ్రెస్ పార్టీ నుంచి 20 కుటుంబాలు ఈరోజు పెద్ద ఎత్తున టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి. అలాగే మన నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివిధాలుగా అండగా ఉంటున్నారని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, టిఆర్ఎస్ పార్టీకి ప్రతి కార్యకర్త ఒక సైనికుడేనని ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉండి మళ్లీ మన మునుగోడులో గులాబీ జెండా ఎగురవేసి దిశగా పని చేయాలని కోరారు.